


**ఆ రోజు ఉదయం లేచిన దగ్గర్నుంచి ప్రపంచం అంతా ఒకటే గగ్గోలుగా ఉంది.**

**కంప్యూటర్ ఆన్ చేసినవాళ్ళందరికీ ఒకేరకం ఇ-మెయిల్ మెసేజ్ కనిపిస్తుంది. అది తప్పించి ఇంకేదీ రావటం లేదు. మౌస్‌ని ఎంత కదిపినా ఒకే మెసేజ్. వాళ్ళు ఏదన్నా ఫీడ్ చేసినా పోవటం లేదు.**

కొన్ని సంవత్సరాల క్రితం వినాయకుడు పాలు తాగినప్పుడు, ప్రపంచం యావత్తూ ఎలాగ దిగ్భ్రాంతి పడిందో, ఇప్పుడు కూడా అలాగే అందరూ నిర్ఘాంతపోతున్నారు.

ఆ మెసేజ్ తప్ప ఇంకేదీ రావటం లేదు. మెమరీ రావటం లేదు. ఇంటర్‌నెట్ పోవటం లేదు. కంప్యూటర్స్ అన్నీ ఒక్క మాటుగా స్ట్రైక్ చేస్తున్నట్లు ఒకే ఒక్క మేసేజ్ ప్రపంచంలోని అన్ని కంప్యూటర్ల మీద కనిపిస్తోంది.

దాంతో ప్రపంచం అంతా ఒకటే గందరగోళం.

ఏమిటీ విచిత్రం?

అన్ని కంప్యూటర్ల మీద ఆ ఒక్క మేసేజ్ మాత్రమే రావటం ఏమిటి? పైగా స్వర్గం నుంచి దేముడు ఆ మెసేజ్‌ని ఫీడ్ చెయ్యడం ఏమిటి?

ఆ మెసేజ్ కింద సంతకం ఇలా ఉంది.

దేముడు
స్వర్గం నుంచి
అని వుంది.

ఈ వింతకి ప్రపంచం యావత్తూ ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నది. వాళ్ళ కంప్యూటర్ మెదళ్ళు వేగంగా ఆలోచిస్తున్నాయి. ఫోన్లు అన్నీ ఎంగేజ్. ఒకరికొకరు ఈ వింత గురించి చెప్పుకుంటున్నారు. అడుగుతున్నారు. ఒకే సమాధానం అందరి దగ్గర్నుంచి. అవును మా కంప్యూటర్ లోనూ అదే మెసేజ్ వస్తోంది.

ఏమిటీ విచిత్రం.

అయోమయంగా ఉంది అందరికీ.

ప్రపంచ మేధావులు సహితం ఈ వింత పరిణామం అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.

అసలేం జరిగింది?

❋ ❋ ❋

ఒక రోజు దేముడు "భూగ్రహం పైకి వాహ్యాళికి వెళ్ళి చాలా రోజులు అయింది. ఒక సారి అలా షికారు వెళ్ళి వస్తాను." అనుకుని బయలుదేరాడు. (భూవాసులకి ఒక సంవత్సరం దేముడికి ఒక రోజు) భూమండలానికి చాలా కుతూహలంగా షికారు బయలుదేరాడు.


తన సృష్టి ఎలా వుందో ఎన్ని గొప్ప మార్పులు తెచ్చిందో చూడాలనిపించింది. మనుష్యులు చాలా తెలివి మీరిపోతున్నారని, రోజు రోజుకి దేముడ్ని మించిపోతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. క్లోనింగ్ ద్వారా సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నారని, గుండెను సైతం బయటికితీసి, వైద్యం చేసి తిరిగి అమరుస్తున్నారని కన్ను పాడైతే కన్ను, కాలు పాడైతే కాలు తీసి కృత్రిమ అవయవం అమరుస్తున్నారని, మరణించినవారి అవయవాలను సహితం తీసి బ్రతికున్న అంగ వైకల్యం కలవారికి అమర్చి తిరిగి వాటిచేత పని చేయిస్తున్నారని, కిడ్నీ మార్పిడి, గుండె మార్పిడి, కళ్ళ మార్పిడి, పళ్ళు మార్పిడి... ఇలా వాళ్ళు చెయ్యలేనిదేదీ లేదని, మరణాల్ని సయితం వాయిదాలు వేయిస్తున్నారని, శవాలను కుళ్ళిపోకుండా ఏళ్ళ తరబడి వుంచగలుగుతున్నారని, చంద్రమండలంలోకి కాలుపెట్టి, అక్కడి మట్టిని పెళ్ళగించి పరిశోధనల కోసం తీసుకొస్తున్నారని, అగ్ని జ్వాలలు మండే సూర్య మండలానికి కూడా చేరుకోవటానికి ఆయత్తం అవుతున్నారని అబ్బో.. అంటూ అనేలా ఎన్నెన్నో వింటున్నాడు దేముడు. ముచ్చటేసింది ఆయనకి.

తను సృష్టించిన మట్టిముద్దలాంటి ఆదిమానవుడు జంతువులతో సమంగా జంతువులా బతికినవాడు. సృష్టికి ప్రతిసృష్టి చేసి, దివిని భువికి దింపే ప్రయత్నం కూడా చేస్తున్నాడంటే ఆనందం కలిగింది. పుత్రోత్సాహం తండ్రికి.. అన్నట్లు తన బిడ్డలు ఇంతకి ఎదిగారా అనుకుంటే సంతోషం కలిగింది. ఒక్కసారి ఆ పెరుగుదలని అభివృద్ధిని, అద్భుతాల్ని, ఆ శాస్త్రవిజ్ఞానాన్ని కళ్ళారా చూడాలని చాలా రోజుల తరువాత... అలా భూమి పైకి వాకింగ్‌గా వచ్చాడు. మబ్బుల పల్లకి మీద కూర్చుని గాలి తరంగాలలో తేలుతూ ప్రపంచం అంతా తిరిగాడు. తన మనోనేత్రం తెరిచి ఒకసారి గతం మెమరీ తిప్పి "ఓహో మానవా భళి భళి నీ తెలివి అమోఘం.. భళి భళి" అనుకుంటూ వర్తమానానికి దృష్టి నిలిపి, భయకంపితుడు అవుతూ భవిష్యత్ దర్శనం చేస్తూనే వెర్రికేక పెట్టాడు. భగవంతుడి మనోనేత్రానికి భవిష్యత్తులో మానవులందరూ కోరలు కొమ్ములతో భయంకర రాక్షసుల మాదిరి శంభుని శంభుల్లాగ, నరకాసురుల్లాగ, రావణాసురులు మాదిరి, కంసుడిలాగ కనిపించసాగారు. ఇంకా రక్తపింజరల్లాగ కనిపించారు. అంతే కాదు, తాము కూర్చున్న

## అందుకే ఒళ్ళు మంట!

సుశ్మితాసేన్‌కి తన ఐశ్వర్యవంతుడైన ప్రియుడు డైమండ్స్‌ని, ఖరీదైన ఇంటిని కొనిచ్చాడని వస్తున్న పుకార్లపట్ల ఆమె ఘాటుగానే స్పందించింది. నేను కష్టపడి సంపాదించుకున్న సొమ్ము అదంతా. ఈ పుకార్లన్నీ ఎలా పుట్టుకొస్తాయో నాకర్థం కాదు. ఎవడో నాకిచ్చాడని నానా భ్రష్టు పట్టిస్తున్నారు. అయినా ఎవరు ఎవరికిస్తే మీకేమి? అందుకే నాకు ఒళ్ళు మంట" అంటూ నిప్పులు కురిపించింది.

'మనం మాత్రం ఏమన్నాం? 'ఆయన'గారు ఇచ్చారట కదా? అనేకదా అడిగాము!' ఉన్న మాట చెబితే ఉలుకెక్కువంటే ఇదేనేమో!



## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

☆ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

☆ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

☆ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

☆ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

☆ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. – ఎడిటర్


కొమ్మల్ని తామే నరుక్కునే మూర్ఖపు వెధవల్లాగ కూడా కనిపించారు. ఇంకా బాంబుల మోతలు నిలువునా కూలిపోతున్న బహుళ అంతస్తులు.

"భూలోకం నరకలోకం అయిందా! మానవులు దానవులు అయ్యారా! అన్నట్లు శిథిలం అయిపోతున్న ఓజోన్ పొర, బాంబుల మోతలు, అణ్వస్త్ర ప్రయోగాలు, భయంకర భూకంపాలు, ఘోర అగ్ని ప్రమాదాలు, మంచు తుఫానులు, ఇసుక తుఫానులు, చెట్లు చేమలు కన్ను పొడుచుకున్నా కానరాని ఇసుక ఎడారులు, వందలాది మానవ మృతదేహాలు, కూలిపోయిన విమాన శకలాలు, ఘోరం అయిన రైలు ప్రమాదాలు, రక్తపాతం, మతకల్లోలాలు, కూలిపోతున్న దేవాలయాలు, మసీదులు, చర్చిలు, వందలాది మానవ కంకాళాలు, కాలిపోయిన పసిపిల్లల దేహాలు, అనాథలైన పసిపిల్లల రోదనలు, హాహాకారాలు, మానవ కళేబరాల్ని పీక్కు తింటున్న జంతువులు, రాబందులు, అంతర్ నేత్రం ముందు అంతటి భయంకరమైన దృశ్యాలు కనిపిస్తుంటే వెర్రికేక పెట్టినట్లు అంతర్ నేత్రం మూసేశాడు. దేముడ్ని అయినా నేనే ఈ నాశనం చూడలేక పోతున్నానే. అలాంటిది ఈ మానవులు దేముడికి మనసంతా కకావికలం అయిపోయింది. పోటెత్తిన సముద్రం అయిపోయింది. భవిష్యత్తు అంతా భయంకరమే. మానవ ప్రపంచ వినాశనం, అతి తెలివి, స్వార్థం, కుల ద్వేషం, మత కల్లోలం, నిలువునా ఒణికినట్లు అయిపోయాడు దేముడు. చలించడం, ఒణకడం, వూపిరి ఆడక పోవడం ఇవన్నీ మానవాధములకి. కానీ ఈ దిక్కుమాలిన అవలక్షణాలు అన్నీ అమృతం తాగిన నాకు సంక్రమించాయేమిటి?" అనుకున్నాడు అయోమయంగా దేముడు. ఇంక భూమండలంపై ఒక్క క్షణం కూడా వుండలేనివాడిలా స్వర్గానికి తిరుగు ప్రయాణం అయ్యాడు గాలి వేగంలా. దారంతా ఆలోచనలతో. మానవతా విలువలతో మనిషిని సృష్టించాడు తను. మనిషి తెలివిమీరాడు అంటే ఆనందించాడు, కానీ అతితెలివి మీరాడని ఇప్పుడే అర్థం అయ్యింది. మనిషిలో జాలి దయ కలగలిపాడు. కానీ అవి ఇప్పుడు రాక్షసంగా వికృతరూపంగా ఎలా మారాయో దేముడికి అర్థంకాలేదు. వారిని కళాహృదయులు సౌందర్య పిపాసులుగా సృజించాడు.

కానీ వారు సృష్టించిన అద్భుత అందాల్ని వారే ఎలా ఎందుకు ధ్వంసం చేసుకుంటున్నారో అర్థంకాక అయోమయస్థితిలో దేముడు ఇరుక్కుపోయాడు. పొరపాటెక్కడ జరిగిందో, ఎలా మొదలయ్యిందో దేముడికి అర్థం కాలేదు. తీరిక లేక కొన్ని రోజుల (సంవత్సరాలు) తరబడి మనిషిని మర్చిపోవటం తను చేసిన పొరపాటా అని కూడా అనిపించింది. అయ్యో అయ్యో అనుకున్నాడు ఆవేదనగా.

గాలిలో తేలుతున్నా వూపిరి ఆడనట్టు ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. గుండెపోటు వచ్చినట్లు చెడ్డ బాధేసింది. ఈ దిక్కుమాలిన మానవ లోకంలో అడుగుపెట్టాక నాకు ఈ దరిద్రపు రోగాలు పట్టుకొన్నాయేమిటి అని కలవర పడ్డాడు. నేను తాగిన అమృతం అంతా ఏమైంది అని ఆందోళన పడ్డాడు. దారిలో దూరంగా ఏదో కొండలా కనిపిస్తుంటే ఒక్క నిముషం ఆగి విశ్రాంతి తీసుకుందాము అన్నట్టు ఆ కొండమీదికి వచ్చి కూర్చున్నాడు.

ఆ కొండ మీద ఏదో చిన్న గుడి ఉంది.


గ్యాస్ ట్రబుల్ మలబద్ధకము అజీర్ణము తో బాధ పడుతున్నారా?

క్యాప్‌జైమ్ చూర్ణమ్ ను వాడండి

Capzyme CHURNAM



తయారుచేయువారు :
చంద్రిక ఆయుర్వేదిక్ ఫార్మసీ
విజయవాడ-9

మార్కెట్ చేయువారు :
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.,
పార్కు రోడ్, విజయవాడ-1
ఫోన్ : 2424133

చాలా ప్రశాంతంగా ఉంది. ఆ గుడిలోని మైక్‌లోంచి పాట వినిపిస్తోంది. ఏమా పాట అని దేముడు చెవులు రిక్కించాడు.


"దేవుడికేం హాయిగా ఉన్నాడు. ఈ మానవుడే బాధలు పడుతున్నాడు"

ఆ పాట వింటూనే మళ్ళీ అదిరిపడ్డాడు దేముడు.

"లేదు లేదు నేను హాయిగా లేను. జాలి దయా వుండవలసిన మనిషిలో రాక్షసత్వం, క్రూరత్వం చూసి వలవలమంటున్నాను. నేను హాయిగా లేను" అంటూ వెర్రివెర్రి కేకలు పెడుతున్నవాడిలా, మళ్ళీ వాయువేగంతో మబ్బు పింజెలమీద తేలుతూ స్వర్గం తిరిగి వచ్చేశాడు.

వస్తూనే 14 లోకాలకి సంబంధించిన మాస్టర్ కంప్యూటర్ ముందు కూర్చుని మానిటర్ ఆన్ చేశాడు. 'మౌస్'ని వేగంగా కదుపుతూ ఇంటర్‌నెట్‌కి వచ్చి భూమి గ్రహం దగ్గర క్లిక్ చేశాడు. తన చేతి వేళ్ళను అత్యంత వేగంగా మెరుపుల మాదిరి కదిలిస్తూ తన మనోభావాల్ని ఫీడ్ చెయ్యసాగాడు. భూమికి ఇ-మెయిల్ టైపు చెయ్యసాగాడు.

"ఓ నా ప్రియమైన భూగ్రహవాసులారా! నా ఇష్టులైన మానవులారా! మీ మీద ఎన్నో ఆశలతో, ఎంతో నమ్మకంతో మిమ్మల్ని సృష్టించాను. మీరా నన్ను మించిన తెలివితేటలతో ఎదగాలని ఆశించాను. అందుకు తగిన పుష్కలమైన వనరులతో అందమైన ప్రకృతిని మీకు ప్రసాదించాను. నేను ఆశించిన దానికంటే మీరు ఎన్నో వేల వేల రెట్లు ఎదిగారు. కానీ తావి లేని పూలమాదిరి మీరు తయారయ్యారు. మీ తెలివిని సద్వినియోగానికి కాక వినాశనానికి ఎందుకు వినియోగిస్తున్నారు? మీ వేలితో మీ కన్ను మీరే ఎందుకు పొడుచుకుంటున్నారు? మీరు కూర్చున్న కొమ్మని మీరే ఎందుకు నరుక్కుంటున్నారు? మానవులంతా ఒకటే. అందరిలో ప్రవహించేది రక్తమే. పేర్లు వేరయినా దేముడు ఒక్కడే అంటూనే మళ్ళీ మతకలహాలు ఎందుకు సృష్టించుకుంటున్నారు? ఈశ్వర్ అల్లా తేరేనామ్ అని పాడుతూనే మళ్ళీ మీ దేవుడు, మా దేవుడు అంటూ మారణహోమం ఎందుకు చేస్తున్నారు? నోరు ఒక మాట, ఆలోచనలు ఒక మాటగా మీ మొదళ్ళు వక్రంగా ఎందుకు పయనిస్తున్నాయి. అసలు ఇన్ని మతాలు, ఇన్ని కులాలు, ఇందరు దేవుళ్ళు ఎవరు సృష్టించారు? ఎవరి పుట్టుక అయినా తల్లి గర్భం నుంచి ఒకేలా జరుగుతుంది. ఎవరి మరణం అయినా చివరికి మట్టినే చేరుతుంది. మానవులు అందరూ ఒక్కటే అన్న సిద్ధాంతానికి నిదర్శనం ఇది ఒక్కటి చాలదా? ఆ మాత్రం గ్రహించలేని మీ తెలివి ఎందుకు? వినాశనానికా? అయినా మీరు మా దేవుడు, మా మతం అని ఎందుకు వాదులాడుకుంటున్నారు? గులాబి అందమైన పుష్పం, అలా అని మిగతా అన్నిజాతుల పుష్పాలు నశించి ప్రపంచం అంతా గులాబీ తోటలే వున్నాయనుకోండి. మీకు ఆనందం కలుగుతుందా? విసుగు పుట్టదా? ఆలోచించండి. అన్నిరకాల పుష్ప జాతులు వుంటేనే తోట అందంగా వుంటుంది. ఎవరికి నచ్చిన ఆచారాలు వారు పాటించవచ్చు. కడుపున పుట్టిన బిడ్డకు ఒక పేరు నామకరణం అంటూ పెడతారు. కానీ నిత్యం వాడుకలో నాని, బుజ్జి, కన్నా, బంగారం అంటూ రకరకాల పేర్లతో పిలుచుకోవటం లేదా? ఎందుకు? ఎవరి ప్రేమ వారిది. ఎవరి అభిరుచి వారిది. అంతే. అంత మాత్రాన బిడ్డ రూపాలు వేరు అవుతాయా? రూపం ఒకటే. పేర్లు వేరు. దేముడూ అంతే కదా? 'మా దేముడు గొప్ప మా దేముడు గొప్ప' అని వాదాలాడుకుంటున్నారు ఎందుకు మూర్ఖుల మాదిరి. అసలు దేముడు అన్న పదానికి అర్థం ఏమిటి? ఏ మతం దేవుడైనా దేవుడే. ఒక మతం దేవుడు దేవుడు. ఇంకో మతం దేవుడు రాక్షసుడు కాదు. మీరు కూడా మా దేవుడు మీ దేవుడు అనే కొట్లాడుతున్నారు. అంటే అవతల మతంవారి దేముడ్ని కూడా దేముడు అనే అంగీకరిస్తున్నారు. మరి ఇంకా ఈ కొట్లాటలు ఎందుకు? పైగా మా దేముడు గొప్ప అన్న పదానికి అర్థం ఏమిటి? పైగా ఈ వాదాలాటల్లో విధ్వంసం ఏమిటి? ఏ మతానికి చెందినవారి దేముడైనా ఇతర మతాల్ని వాళ్ళ దేముళ్ళని నాశనం చెయ్యమని చెప్పాడా? ఏ మతగ్రంథం అయినా అలాంటి బోధనలు చేసిందా? అలా చేస్తే అది మతగ్రంథం కాదు. ఆ దేముడు దేముడు కాదు. ఆలోచిస్తే మీకే అర్థం అవుతుంది. వివేకం తెచ్చుకోండి. చచ్చిన మీ లోని మానవత్వాన్ని మేల్కొపుకోండి. మత కల్లోలం మారణహోమం ఆపి ఆలోచించండి. మానవత్వం అనే అందమైన పూల తోటని కాల్చి బూడిద చెయ్యకండి. తల్లి తన కన్నబిడ్డని తనే చంపుకున్నట్లు తన అక్కచెల్లెండ్రు, అన్నదమ్ములని తనే నరికి పారేసినట్టు మీరు అహోరాత్రులు శ్రమించి సంపాయించుకున్న



## వంటా గింటా జాంతానై!

సంజయ్‌కపూర్‌తో పెళ్ళాడి ఓ ఇంటిదైన కరిష్మాకపూర్‌ని 'అందరు కొత్త పెళ్ళి కూతుళ్ళు చేసినట్లుగానే మీ ఆయన కిష్టమైన వంటకాలు చేసి పెడుతున్నావా?' అనడిగితే "అలాంటివన్నీ మన వంటికి పడవు. వంట చేయడంలో నాకన్నా ఆయనే కొంత బెటర్. మనకలాంటివి చేతకాదు. వంటా గింటా జాంతానై" అంటూ అసలు విషయం చెప్పింది. పెళ్ళయింది కదా! అవకాశాలెలా ఉన్నాయంటే "మంచి అవకాశాలే వస్తున్నాయి. నేనే చేయడం లేదు" అంటూ ముక్తసరిగా చెప్పింది.

విజ్ఞానాన్ని మీరే నాశనం చెయ్యకండి. పెరుగుట విరుగట కొరకే అన్న సామెతని నిజం చెయ్యకండి. చల్లని ప్రాణవాయువుల్ని విషపూరితం చెయ్యకండి. పచ్చని వాతావరణాన్ని అణ్వాయుధాలు ప్రయోగించి కాల్చి బూడిద చెయ్యకండి.

ప్రియమైన బిడ్డలారా! మానవులారా! అయ్యో! మిమ్మల్ని చూస్తుంటే నాకెంతో ఆవేదనగా వుంది. కానీ నాలో ఏదో ఆందోళన.. గాభరా. అర్థం లేని కలవరపాటు. అయోమయం. మీ భూ గ్రహానికి వచ్చాకనే నాలో ఈ మార్పులు. ఓమ్మో! ఇదేం భూలోకం! నాక్కూడా బి.పి., గుండె జబ్బు వచ్చినట్లు.. ఇష్టో మీకెంతో చెప్పాలని వున్నా ఎందుకో చెప్పలేకపోతున్నాను. ఏదో నిస్సహాయత. ఇన్నాళ్ళుగా నిత్యం నేను తాగిన అమృత ప్రభావం అంతా ఏమైపోయిందో. మీ లోకం వచ్చి అక్కడ దుస్థితి చూశాక నాలో ఈ వికార రోగం వచ్చింది. మీ కాలుష్యం సోకి నాలోని అమృతతత్వం కలుషితం అయినట్టుంది మానవుడా! కాస్త నా మనసు స్థిమిత పడ్డాక మీ భూ మండలంలో చెలరేగుతున్న వినాశం నేను కాస్త అర్థం చేసుకొని అరాయించుకున్నాక మళ్ళీ ప్రశాంతంగా ఇంకోసారి మీకు ఇ-మెయిల్ ఇస్తాను. నా మనోభావాన్ని మీ ముందుంచుతాను. కాస్సేపు మీతో ఛాటింగ్ చేస్తాను. మీరు మానవులుగా జన్మించారు. మానవత్వంగా బ్రతకటానికి ప్రయత్నించండి. నాలో కొత్తగా ప్రవేశించిన దిక్కుమాలిన ఈ గాభరా భయాందోళనలు తగ్గాక మళ్ళీ మీకు మెసేజ్ పంపుతాను. ఓయమ్మో! ఇదేం భోలోకంరా నాయనా. ఈ లోకాన్ని నేనే సృష్టించానంటే నా మూతి మీద నేనే కొట్టుకోవాలనిపిస్తోంది. అయ్యా ఆఖర్న ఓమాట మీ భోలోకవాసులందరూ సోదరుల మాదిరి, స్నేహితుల మాదిరి పరస్పర సహకారంగా బ్రతకండి. బిడ్డలారా ఇదే నా మెసేజ్ సారాంశం. ఇ-మెయిల్ పంపుతా... ఉంటాను.

ఇట్లు
దేముడు స్వర్గం నుంచి.

## నా పేరు చెప్పే అతన్ని ఆటపట్టించింది

ఐశ్వర్యారాయ్, వివేక్ ఒబెరాయ్‌ల ప్రేమ సంగతేమో కానీ, అంతకన్నా ముందు వివేక్ నా బాయ్‌ఫ్రెండంటూ బాంబు పేల్చింది దియామీర్జా! 'నిజమా!' అని ఆశ్చర్యపోకముందే "ఈ విషయం ఐశ్వర్యకి కూడా తెలుసు. మీకు తెలుసో లేదో! 'క్యోం హోగయానా?' షూటింగ్ సమయంలో మాటిమాటికి నా పేరెత్తి ఆమె వివేక్‌ని ఆటపట్టించేది. ఎందుకంటే ఆ సినిమాలో ఆమె పేరు దియా" అంటూ గతం చెప్పుకొచ్చింది. ఇంతకీ అయిపోయిన రామాయణం ఇప్పుడెందుకు చెబుతున్నట్లో!



✻ ✻ ✻

మొహమ్మద్ ఖతామి
జార్జి బుష్
స్మగ్లర్ వీరప్పన్
తమిళ టైగర్ ప్రభాకరన్
ఖోమెయిని...

ఇలాంటి ఎందరో మహామహులు ఆ రోజు ఉదయం లేస్తూనే అలవాటుగా సిస్టమ్ ఆన్ చేశారు. దేముడు ఇచ్చిన ఇ-మెయిల్ చూస్తూనే ప్రపంచం యావత్తు నివ్వెర పోయింది. ఆలోచనలో పడింది.

ఇది ఎవరిదన్నా ఆకతాయితనమేమో అనుకున్నారు. 'హేకర్స్' ప్రభావం కావచ్చు అనుకున్నారు. కానీ ఏ ఛానల్ తిప్పినా అన్ని దేశాల కంప్యూటర్ స్క్రీన్ మీద ఒకే మేసేజ్.

"దేముడు దగ్గర్నుంచి వచ్చిన ఇ-మెయిల్. ఇది నిజంగా దేముడు స్వర్గం నుంచి ఇచ్చిన ఇ-మెయిలా? లేక వైరస్ ప్రభావమా? ఏదన్నాగానీ ఆ ఇ-మెయిల్ గురించి ఆలోచించాల్సిందే. మానవతా విలువల్ని గాలికి ఒదిలేసి కేవలం సాంకేతిక పరిజ్ఞానం వెనక పరుగులు తీస్తే భవిష్యత్తు భయంకరమే. అంధ కారబంధురమే. ఇకనైనా మనం మను ష్యులుగా జీవించే ప్రయత్నం చెయ్యటం ఘం చిది" అనుకుంటూ ఎవరికి వారు అంతర్ మధనం, ఆత్మవిశ్లేషణ చేసుకోవడం మొదలు పెట్టారు. ✻

